# భా. వి. సంఘం

**పోతాప్రగడ సత్యనారాయణమూర్తి**

"ఇప్పటికే దేశంలో వేలకొద్దీ లక్షల కొద్దీ వెలిసిఉన్న సంఘాలు చాలక మళ్ళీ కొత్త సంఘం ఇదొహాటా మన దుంప తెంపడానికి ? ఈ సీతాపతికేం పనిలేదు కాబోలు ! మొన్నటికి మొన్న పనిలేనివాళ్ళ సంఘం అంటూ ఒకటి స్థాపించాడు. అంతకుముందు ప్రారంభించినవి సరేసరి. సినిమా ప్రేక్ష్యం లేని వాళ్ళ సంఘం, రైళ్ళుతప్పి ప్లాట్‌ఫారాల మీద అఘోరించేవాళ్ళ సంఘం, కాళ్ళు పట్టేవాళ్ళ సంఘం, కంఠం నులిమేవాళ్ళ సంఘం, గోతులుతీసేవాళ్ళ సంఘం, కొంపలు కూల్చేవాళ్ళ సంఘం, నా మొహం సంఘం, నా నెత్తి సంఘం అంటూ సవాలక్ష సంఘాలు. వీటి అన్నింటితోటీ తీరలేదేమో అబ్బాయికి సంఘాల సరదా. మళ్లీ ఇదేదో కొత్త సంఘం మొదలెడుతున్నాడు. దీనిక్కూడా మనం చందాలు చెల్లించుకొని సభ్యులుగా చేరాలేవిటి ఖర్మ ? అసలిప్పటికే, ఈ చందా లేవిటి ఈ సభ్యత్వాలేవిటి అంటూ హెూం డిపార్టుమెంటునుంచి తెగ మెమోలూ ఆడిట్ అబ్జెక్షనులూ వచ్చి పడుతున్నాయి" అంటూ ఆ వాద వింటూనే బాగా దట్టించిన చిచ్చుబుడ్డి లాగ తాడియెత్తున లేచిన క్లబ్బు ప్రెసిడెంటు కామేశ్వరరావు కాస్తా, తాటాకు మంటలా చప్పగా చల్లారిపోయి, ఆ తర్వాత క్లబ్బులో సీతాపతి స్థాపించబోయే సంఘంయొక్క ప్రస్తావన వచ్చినప్పుడల్లా, పేపరోటి మొహానికి అడ్డ పెట్టుకొని ముసిముసి నవ్వులు నవ్వుతూ ఓ మూల కూర్చోసాగాడు.

ప్రెసిడెంటు కామేశ్వరరావు ప్రవర్తన ఇలా ఉంటే ఇతర క్లబ్బుమెంబర్ల కంగారు ఇంకోరకంగా ఉంది.

"ఎప్పుడూ ఊరు వదలి ఎక్కడికీ వెళ్ళని మన సీతాపతి, భా. వి. సంఘం అంటూ ఈ మధ్య వారానికి అయిదేసి రోజులు పత్తాలేకుండా ఎక్కడికి పోతున్నాడు చెప్మా ! ఏ ఊళ్ళేనా వెళుతున్నాడా ?... అ... అతను వెళ్ళే ఊళ్ళేం ఉన్నాయి...? అత్తారి ఊరికి వెళ్ళడు కదా, "మళ్లీ ఛస్తే మీ గడపతొక్కను. మీ అమ్మాయిని కాపురానికి తీసుకు వెళ్ళను" అంటూ పెళ్ళి పీటలమీదే శపథం చేసేశాడు. ఇంక మరి ... అత్తారి ఊరూకాక ఉన్న ఊరూకాక మరో ఊరూ మరో పూరు సేవించడానికి మన వాడేం మందుల ఏజంటా, మహా నాయకుడా ?... అధమం, కేంపుల్ని పిక్‌నిక్‌ల లాగా హనీ మూనుల్లాగా గడుపుతూ, ఆఖరికి ఇల్లాలి పుట్టినరోజునైనా ఇంట్లో విస్తరెయ్యని ఘనమైన గవర్నమెంటు ఆఫీసరైనా కాదాయె! మరయితే, ఇన్నాళ్లూ ఏ మోతున్నట్టూ, ఎక్కడికి వెళుతున్నట్టూ ?' అంటూ మిగిలిన క్లబ్బు మెంబర్లందరూ మీ మాంస పడుతూ ఉంటే, అతని ఆప్తమిత్రుల ఆందోళన వేరే విధంగా ఉంది.

"కారా కిళ్లీ ఇంజనాడిస్తూ, కరీం బీడీ అవిరివదుల్తూ, గేర్‌రాడ్‌లాంటి అందమైన తన వంకర కుడికాలుని, అలా, అలా, విలాసంగా ఆడిస్తూ, చిరునవ్వుల హెడ్ లైట్ కాంతుల్ని చుట్టూ చేరిన మిత్ర బృందంమీద ఫోకస్‌చేస్తూ, హెూల్డన్ భంగిమలో నిలబడి ఆయాసం తీర్చుకుంటూన్న ఫుల్‌లోడ్ బెంజి ట్రక్కులాగ తొణక్కుండా బెణక్కుండా ఎల్లప్పుడూ నిశ్చలంగా నిలబడి మాట్లాడే మన సీతాపతి, భా. వి. సంఘం అంటూ ఇదేదో కొత్త బాధ్యత నెత్తినేసుకుని, నిలుచున్న చోట నిలబడకుండా సిసింద్రీలా పూరూరా తిరుగుతూ, స్థిమితంగా మాట్లాడకుండా ఏక సీమ టపాకాయ గుత్తిలా ఛట్‌ఫట్‌మంటూ నానాహంగామా చేసేస్తున్నాడు. పాపం వీడికే రాజకీయపు పార్టీ పూనకం అయినా పూనలేదుకదా!" అంటూ బెంగెట్టుకుపోయి బిక్క మొహాలేసుకుని చేసేదేంలేక నిస్సహాయంగా చూస్తూ ఉండిపోయారు.

అయితే, ఆటు క్లబ్బుమెంబర్లూ ఇటు ఈ ఆప్తమిత్రులూ అంతా కలిసి ఒక్కసారిగా తమ తమ ఆదుర్దాలలోంచీ ఆందోళనలలోంచీ తెరుకొని, మళ్లీ అంతలోనే బోలెడు అశ్చర్యంతో మునిగిపోయారు, సీతాపతి పంచిపెట్టిన కరపత్రాలు చదువుకొని.

ఏవిటీ ?...పతిని నడిబజార్లో అమ్మజూపిన పరమసాధ్వీమ తల్లి సత్యభామాదేవి, తన పరాక్రమంతో సమస్త లోకాల్నీ వెలిగించిన దీపావళీ అమావాస్యపుణ్యతిథినాడా ఈ భా. వి. సంఘ ప్రారంభోత్సవం ?... ఆ ప్రారంభోత్సవ సభకి, ప్రస్తుతం క్లబ్బు ప్రెసిడెంటూ; పూర్వాశ్రమంలో జిల్లా పోలీసు సూపరెంటెండెంటూ, అయిన శ్రీ కామేశ్వరరావుగారు అధ్యక్షులుగా ఉండుటకు, ఆయన సతీమణీ, మూడేళ్లకో జిల్లా చొప్పున ఆంధ్రాలోని పది ముఖ్యమైన జిల్లాలనీ మొత్తం ముప్పైయేళ్ల సర్వీసులోనూ భరత రాజ్యం (భర్తకి బదులుగా ఏలిన రాజ్యం) ఏక ఛత్రాధిపత్యంగా ఏలి పడేసిన ఆదర్శపరిపాలనా విదుషీమణీ అయిన శ్రీమతి కామేశ్వరిగారు దయతో అంగీకరించారా ? యిక

శిల్పనీయాంశాలు, సంఘ స్థాపనావశ్య కతా, దాని పూర్వ చరిత్రా దాని విశిష్టతా, ప్రపంచ భా. వి. సంఘ సమావేశావకాశాలూ, కార్యవర్గంఎన్నిక, సంఘ నియమ నిబంధనావళిని రూపొందించుట ఇతర అంశములూనా ?

ఇలా ఒక్క క్లబ్బు మెంబర్లు, సీతాపతి మిత్రమండలే అన్న మాటేవిటి, ఆ కరపత్రం చూసిన ప్రతివాడూ ఆశ్చర్యపోవడమే, ఒక్క తెలుగు మేష్టారుతప్ప. ఊళ్ళో అశేష జనమూ, ఆ సంఘం యేవిటో తెలియక, ఆ కరపత్రంలోని తమాషా యేవిటో అర్థంకాక తలలు బద్దలుకొట్టుకొని ఛస్తూంటే, అదంతా తమకేం పట్టనట్టు ఓద్విలాసంగా చిరునవ్వులు నవ్వుతూ కామేశ్వరరావూ, సీరియస్‌గా మొహం పెట్టుకు ) తెలుగు మేష్టారూ కూచున్నారు ఎవరేనా "ఏవిటిది ? దీనిగురించి మీకేవైనా తెలుసా!" అని అడిగితే సమాధానం చెప్పడం అట్టేపోయి మరింత చిద్విలాసుడుగా కామేశ్వరరావూ మరికాస్త సీరియస్‌గా తెలుగు మేష్టారూ మారిపోతున్నార. పోనీ ఇదేవిటో ఆ సీతాపతినే అడుగుదాం అంటే, అతను ఏక చెడుగుడు ఆడుతున్నట్లు అటూ ఇటూ పరిగెట్టడమేకాని, ఎక్కడేనా ఒకచోట స్థిమితంగా నిలబడితేనా?

ఇలా ఎటూ తేలక ఏమీ అర్థంకాక రెండు మూడు రోజులపాటు ఏసట్లో నీళ్ళలాగ తెగ కళపెళలాడిపోయి కుతూహలం పెంచేసుకున్నారు కనకే, జనం అంతా ఇంకో గంట ముందుగానే సభాస్థలికి చేరుకున్నారు.

నేల యీనినట్టు వచ్చిపడుతూన్న జనాన్ని చూసి "మీమీ సతీమణుల అంగీకార పత్రాలు లేనిదే సభా ప్రవేశానికి అనుమతి లేదం"టూ చిన్న పేచీ పెడదాం అని ముఖద్వారందగ్గరున్న వలంటీర్లు మొదట్లో మా చెడ్డ సరదా పడ్డారు, కానీ, ప్రారంభోత్సవ సభకదా, ఇప్పుడే తగాదాల ప్రారంభం దేనికిలే అని తమాయించుకొని కాబోలు, తర్వాత చూసీ చూడనట్లు వదిలేశారు. అయితే, లోపలికి ప్రవేశించేవాళ్ళందరూ విధిగా బేడ్జీలు ధరించాలని మాత్రం పట్టుబట్టారు. పట్టుబట్టి ం ఏవిటి, పట్టుకొని మరీ తగిలించా చొక్కాలికి.

ాసిస్తూన్న ఒక సుకుమార హస్తం. హస్తాని కెదురుగా ముకుళించి అం ) ఘటించిన రెండు మోటు చేత యా.

ాటిచుట్టూ "భా.వి. సంఘ ప్రతినిధి" అనే అందమైన అక్షరాలూను.


ాడ్డానికి మహా ముచ్చటుగా ఉంది బేడ్జీ

ుఖద్వారందాటి లోపలికి వెళుతూ తే, ఎన్నో చిన్న చిన్న ద్వారాలు ఆర్కీ ంగా ఏర్పాటుచేశారు సమావేశ కర్త ం. శ్రీకృష్ణ పరమాత్మ ద్వా ం, సోక్రటీసు ద్వారం, ఏంఁ సీ ద్వారం, రిప్ వేన్ వింక్ ్ ద్వారం, మహమ్మద్ గజనీ ద్వారం అంటూ ఎంతో వైవి ్యాన్ని ప్రదర్శిస్తూన్న ఆ ద్వా ాల పేర్లు చూసి "ఆహా! ... ఏమి శాల దృష్టి ? ... ఏం అంతర్జా యతా ? ఏం అంతర్లోకీయతా. ... హెహా ... అహా ..." అంటూ మహా ము ్టుపడసాగారు. సభకి వేంచేసిన వా లో జాతీయ సంకుచితతత్వం అం బొత్తిగా కిట్టనివాళ్ళు.

మావేశ స్థలం అంతా జనంతో కిటకిట ఃడిపోతోంది. కూర్చొగలిగినంత మం కూర్చున్నారు. ఇంకా వందల సం లో మిగిలిపోయిన జనం, ఆ కూ ్చన్నవాళ్ళచుట్టూ నిలబడ్డారు. "హా ) నిండిన వెనుక ఆయా గట్లపై కూ ్చండవలెను" అనే షరాని స్మరించుకుం ా.

ం అంతా మంచి సందడిగా ఉనా రు, "యేవండీ. భా. వి. సంఘం అం అర్థం యేవిటో మీకు తెలుసా!" అని కళ్ళ నొకళ్ళు అడుగుతూ, కొందరు ఉత హవంతులు "భారతీయ విద్యార్థి సం ం అంటూ భాష్యం చెబుతున్నారు. కొం రు విద్వాంసులు. "ఆయ్!... అది కాద . 'భా' అంటే భాషా, 'వి' అంటే వివా ం అని అర్థం. భా. వి. సంఘం అం భాషా వివాద సంఘం అన్నమాట; తెలియకపోతే వూరుకోవాలి కాని తప్పు అర్థాలు చెప్పకూడదు. హన్నా" అంటూ కోప్పడుతున్నారు. 'అదేంకాదు. భా. వి. సంఘం అంటే భారీ సంగ్రామవిమోచక సంఘం. కావలిస్తే చూడండి. ఆ చెయ్యి శాంతి దేవతది. ఆ రెండు చేతులూ యుద్ధోన్మాదుడివి" అంటూ తగువులాడుతున్నారు మరి కొందరు శాంతి ప్రియులు.

ఇలా కొందరు ఎవరికి తోచినఅర్థాలు వాళ్ళు చెబుతూ ఎవరికి ఇష్టమైన వ్యాఖ్యానాలు వాళ్ళుచేస్తూ తమ బుద్ధిబలాన్ని చూపిస్తూంటే మరి కొందరు



ఎవరికి వచ్చిన కళని వారు ప్రదర్శిస్తూ తమ తమకళాభినివేశాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారిలో కొంతమంది ఎదురుగా తెర వేసి ఉన్న వేదికని ఉద్దేశించి 'తెర తీయగరాదా' అంటూ సంకీర్తనలు పాడుతూంటే, మరికొందరా సంకీర్తనలకి సరిపడే తాళాల్ని పక్క వారి వీపులమీద వేస్తున్నారు. ఇంకా కొందరు అసహాయశూరులు అలశ్యాన్ని సహించలేక ఈలపాటలు విసురుతున్నారు.

ఈ విధంగా ఏకరణగౌణ ధ్వనిగానూ ఒకటే కోలాహలంగానూ ఉన్న సభాస్థలి అంతా సీతాపతి వేదికమీద తెరముందుకి వచ్చి సభాప్రారంభం కాబోతోందని ప్రకటించాక కానీ సద్దుమణగలేదు! ఉష్... మాట్లాడకండి అని ఒకళ్ల నొకళ్ళు మందలించుకుంటూఎట్టకేలకినిశ్శబ్దతనిసాధించి, ప్రపంచ శాంతిని స్థాపించినంత గొప్పగా సంతోషించారు సభ్యులు.

వేదికని కప్పిఉన్న తెర, నెమ్మది నెమ్మదిగా తప్పుకోసాగింది. వేదిక మీద రెండు కుర్చీలూ ఒక టేబిలూ, వాటి వెనకాల ఎత్తుగా వేళ్లాడుతూన్న మూడు పెద్ద పెద్ద తైలవర్ణ చిత్రాలూ సభ్యులకి కనిపించాయి. ఆ చిత్రాలు గాంధీ, నెహ్రూ, పటేల్, వేమో అనుకున్నారు మొదట్లో జనం అంతా.

కాని ఆశ్చర్యం!

సరస్వతిని తన జిహ్వాగ్రముపై ఉంచిన బ్రహ్మా,

లక్ష్మీదేవిని తన వక్షస్థలంమీద ఉంచుకున్న విష్ణువూ.

సతికి అర్థ శరీరాన్ని అంకితం చేసిన సదాశివుడూను.

ఆ చిత్రాల్ని చూసే విస్తుపోతున్న సభ్యులు, ఆ చిత్రాల వెనకచుట్టూ అర్ధ చంద్రాకారంలో ఎర్రని పట్టుగుడ్డమీద వచ్చని జరీ రిబ్బనుతో కళ్ళు జిగేల్ మనిపించేలా కుట్టిన పెద్ద పెద్ద అక్షరాలు చూసి మరీ ఆశ్చర్యపోయారు. కళ్ళు నులువుకొని మరీ చూసి అక్షరాలు కూడ బలుక్కుంటూ చదవారు.

భా..ర్యా...వి..ధే..యు..ల..సం..ఘం.

ఒక్క క్షణం అలా తెల్లబోయినా, మళ్ళీ అంతలోనే అంతా అర్థం అయిపోయి, పగలబడి నవ్వుతూ, సభా స్థలి అంతా దద్దరిలిపోయేలా చాలా సేపటి వరకూ విపరీతమైన కరతాళ ధ్వనులు చేశారు సభ్యులు యావన్మందీ.

"భా. వి. సంఘానికి భూలోకంలో ఫౌండర్ ప్రెసిడెంటు అయిన శ్రీకృష్ణ పరమాత్మను సమావేశసభ్యుల హృదయాల్లో సమావేశించి, సభని ప్రవేశించవలసింది"గా ప్రార్థిస్తూ కృష్ణుని ఫొటో ఒకటి తెచ్చి ఓ కుర్చీలో పెట్టి ఆ ఫొటోని కృష్ణునికి ప్రీతి అయిన పారిజాత పుష్పంతో సీతాపతి అలంకరించినప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఆతర్వాత కామేశ్వరరావుగారిని రెండో కుర్చీమీదికి అధ్యక్షులుగా ఆహ్వానించి, ఆయన మెడలో పూలహారానికి బదులు, హారంలాగే గుండ్రంగా మలచి కుచ్చిళ్ళు పెట్టిన అందమైన సన్నని వాయిల్ చీర వేసినప్పుడు మాత్రం సభలో ఎవరో "షేమ్!... షేమ్!" అంటూ అరిచారు.

వెంటనే ముందు వరసలో కూచున్న తెలుగు మేష్టారు లేచి నిలబడి వెనక్కి తిరిగి "షేమేమిటి షేము... ? ఔచిత్యాన్ని అమోఘంగా పాటించినందుకు సెభాష్ అనడము అట్టే పోయి షేముటు !... షేము!" అంటూ గట్టిగా మందలించారు.

సభ్యులకి అదంతా మంచి సరదాగా కనిపించిందేమో, తెలుగు మేష్టారు చెప్పింది సమంజసముగాతోచి "అవును సెబాష్" అంటూ ఒక్క కంఠముతో అరిచారు. దానితో సభ మాంచి రసకందాయంలో పడింది. తనకందాయ ఫలాన్ని నిందించుకుంటూ, పాపం "షేమ్" అని అరిచిన వ్యక్తి మాత్రం షేమ్ అయిపోయి ఉక్కిన పేనులా కూర్చుండి పోయాడు.

ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ అధ్యక్ష స్థానంలో కూర్చున్న కామేశ్వర రావు, కార్యక్రమంలో మొదటి అంశము ప్రార్థన, అని ప్రకటించడంతోటే, సభ్యులు యావన్మందీలేచి నిలబడ్డారు. తెలుగు మేష్టారు వేదికమీదకి వచ్చి శ్రావ్యంగా.

జలజా తాసన వాసవాది సురపూజా
భాజనంబై తన
ర్చులతొంతా యుధు కన్నతండ్రి
శిరము చోప్పవాము పాదమ్ముసన్
తొలగం ద్రోచెలతాంగి అట్లయగు
నాధుల్నే రముల్సేయ పే
రలుకన్ జెందినయట్టి కాంత లుచిత
వ్యాపారముల్ ... సే... య... రే?

అనే ప్రార్థనా పద్యం చదివారు. పద్యం అర్థాన్ని పద్యం చివర ఆయన కావాలని చేసిన మార్పుని పసిగట్టిన రసజ్ఞులు, ప్రార్ధనకి చప్పట్లు కొట్టకూడదనే నియమాన్ని ఉల్లంఘించి, "భలే... భలే..." అంటూ గట్టిగా చప్పట్లు కొట్టారు.

ఆ తర్వాత అధ్యక్షుల ఆదేశాన్ని అనుసరించి సీతాపతి ఈ విధంగా ఉపన్యసించ నారంభించాడు.


"భార్యా విధేయ ధురీణులారా ... మిత్రులారా !..."

"ఓ ...య్ !" అంటూ సభలో అరుపు. దాంతో సీతాపతి కొంచెం గాభరాపడి, కొంచెంసేపు ఆగి, మళ్ళీ నెమ్మదిగా మొదలెట్టాడు— "అసలీ సంఘ ప్రారంభోత్సవానికి జనం వస్తారా ... ఒకవేళ వచ్చినా సరదాగా పెద్దమనస్సు చేసుకొని ఉదారబుద్ధితో సభాకార్యక్రమంలో పాల్గొంటారా అని మొదట్లో నేను చాలా భయపడ్డాను. కాని నా భయం కేవలం అర్ధరహితం అయిందని మీరు నిరూపించారు... మీకు నా కృతజ్ఞతలు"

"వోట్ ఆఫ్ థేంక్సు చివరోయ్ ... ఇప్పుడు కాదు"

"అసలు విషయం మొదలెట్టూ ..." అంటూ సభలో కేకలు.


"వస్తున్నా ... అసలు విషయానికే వస్తున్నా. ఇప్పుడీ సంఘాన్ని అత్యవసరంగా స్థాపించడానికిగల కారణాన్ని మొదట మనవిచేస్తా. సృష్ట్యాదినుండీ సంసారం అనే రథానికి భార్యాభర్తలిరువురూ చెరో చక్రంలాంటివారు అనే భావం గాఢంగా మనస్సులలో పాతుకుపోయి ఉందికనక, ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనే ఆలోచన ఇంతవరకూ ఎవ



రీకి రాలేదు. మాకు వాళ్ళు అన్యాయం చేస్తున్నారు, మాపై వాళ్ళు అధికారం ఛలాయిస్తున్నారు అనే అనుమానమే కలగలేదు. కాని ఈమధ్య, అనగా అయిదారు దశాబ్దాలనుంచీ, మిధునరాశిపై

వృశ్చికరాశియొక్క ప్రభావం పడడం వల్లనో ఏమో"

"ఒకరాశిమీద ఇంకోరాశి ప్రభావం పడడం ఏమిటి? జ్యోతిషం తెలియకపోతే ఊరుకో" అంటూ సభ్యుల కేకలు·




"క్షమించండి ... మరి ఎందువల్లనో ఏమో స్త్రీ పురుషులమధ్య ఈమధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు రాసాగాయి. అందులో ఎక్కువగా స్త్రీలు మగవారి నిజాయితీని శంకిస్తున్నారు. పురుషుడు తనని బానిసగా చూస్తున్నాడనీ, తనకంటే అధికుడులా ఉంటున్నాడనీ నేటి సామాన్య స్త్రీ అపోహ — ఈ అపోహని పోగొట్టడానికి ప్రజాసంఘాలూ ప్రభుత్వాలూకూడా ఎంతో కృషిచేస్తున్నాయి సంస్కరణలు చేస్తున్నాయి; శాసనాలు రూపొందిస్తున్నాయి. హామీలు ఇస్తున్నాయి. రక్షణలు కల్పిస్తున్నాయి. అయినా ఆ అపోహ పోవడంలేదు. మీదు మిక్కిలి ఇంకా పెరిగిపోతోంది. వైషమ్యం హెచ్చి అనుమానం పెరిగి నమ్మకం నశిస్తోంది. ఫలితంగా మొత్తం ప్రపంచం ప్రపంచం అంతా స్త్రీ కూటమి, పురుష కూటమి అనే రెండు కూటములుగా విడిపోయే ప్రమాదం ఏర్పడింది. మొత్తం అమెరికా రష్యా కూటాలుగా విడిపోయిన రోజునకూడా లోకానికింత ప్రమాదం ముంచుకురాలేదు. వాటిమధ్య సమాసంగా నలగడానికో సామరస్యం సాధించడానికో ఒక అలీన కూటమిఅంటూ అఘోరించింది. దీనికదేంలేదు... అయితే ఇటో లేకపోతే అటో— అందువల్ల విజ్ఞతా ఉదారతాగల పురుషులం అందరమూ, ఇలా సంఘంలా ఏర్పడి, మనం స్త్రీలకంటే అధికులం ఏంకాదనీ, వారిని విధేయులుగా చూడడంమాట అలా ఉంచి, మనమే వారికి నిజమైన విధేయులమనీ, చిత్తశుద్ధితో కార్యాచరణ దీక్షతో వారిలో నమ్మకాన్ని కలిగించాలి — కలిగిస్తాయి కూడా ఇటువంటి సంఘాలు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడి చక్కని నియమ నిబంధనావళిని రూపొందించుకోగలిగితే— ఏ శాసనాలూ, ఏ సంస్కరణలూ సాధించలేని ఫలితాన్ని ఈ సంఘం సాధిస్తుందనీ, స్త్రీలకి పురుషులపై తిరిగి విశ్వాసం ఏర్పడేలా చేస్తుందనీ నా నమ్మకం. అసలు ఈ సంఘ స్థాపనోద్దేశంకూడా అదే. రెండు మహోదగ్రమైన కూటాలుగా మానవ సంఘం విడిపోయే మహా ప్రమా

దంనుండి ప్రపంచాన్ని తప్పించడం కోసమే...'

"ఈ భార్యా విధేయుల సంఘం ప్రారంభిస్తున్నా నంటావు... చాలు చా వయ్యా ఊరుకో- ఎవరేనా వింటే న పోయారు... లోకంలో ఇన్ని సం లంటూ ఉన్నాయికాని భార్యా వి యుల సంఘం అంటూ ఎక్కడా లే" అంటూ లేచాడు సభలోంచి ఒక నల్ల మీసాల మనిషి.

తక్కిన వాళ్ళంతా "కూచో కూచో" అంటూ అరిచారు.

ఆ కూచోమన్నది తననో అవ వాడినో అర్థంకాలేదు సీతాపతి. మీసాల మనిషి ఎదుర్కోడంతోటే స నీరసించిపోయిన సీతాపతి, "కూ కూచో" అరువులతో మరీ కుదేలు పోయాడు. వాళ్ళంతా కూచోమం అరిచింది తననికాదని, ఆ తర్వాత అ అయినా, ఇంకా పైన తన ఉపన్యాసా పొడిగించే ఓపిక నశించిపోయింది కి. అందుకే నీరసంగా బిత్తరపడిపో ముందువరసలో కూర్చున్న తెలుగుమే రికేసి జాలిగా చూశాడు.

రంగం చెడేలా ఉందని కంగారు రెండు ముక్కు రంధ్రాల్లోకి రెట్టిం వస్యాన్నయితే మతాబా గుల్లల్లోకి మం సామానుని దట్టించినట్టు గట్టిగా దట్టి కళ్ళతో సీతాపతిని దిగమని సంజ్ఞ తను వేదిక ఎక్కాడు తెలుగు మేష్టా ఎక్కి —

'ఏవిటి బాబూ ?— భార్యావిధేయ సంఘం అంటూ ఎక్కడా చూడలే అంటావా ? — మానాయనే! — ఈ ఈ త్రిమూర్తుల చిత్రాల్ని చూశావా — ఈ గోపాలకృష్ణుణ్ణో — వీళ్ళంతా దేవుళ్ళూ, పురాణపురుషులూ అంటా పోనీ, సోక్రటీస్ పేరు ఎప్పుడే వినా విన్నావా ? — ఏంటోనీ అనే జగ శూరుడు క్లియోపాత్రా అనే తన ప్రి రాలి కనుసన్నలలో మెలిగేవా నే సంగతి తెలుసా ? — గజనీ మహమ్మద్ భార్యా విధేయత్వం మాటో! వీళ్ళ ఒక్కొక్క రంగంలో ఎంతేసి గొప్ప వాళ్ళు! అయితే వీళ్ళంతా భావ స నేత్రల ఇండ్ల బందీలు కారూ ?'



"హియర్ — హియర్" అని సభలో కేకలు.

"అవునా ? — దీన్నిబట్టి మనకేం తెలుస్తోంది ? భార్యా విధేయుల సంఘం అంటూ ఒకటి ప్రత్యేకం స్థాపించబడలేదు కాని దీని తాలూకు సభ్యులు మాత్రం అన్ని కాలాల్లోనూ అన్ని దేశాల్లోనూ ఉంటూనే ఉన్నారు. అంటే, ఎవరి మట్టుకి వారే ఏకైక సభ్యుడూ, ఎవరి హృదయం వారికే ఈ సంఘ కార్యాలయంగా ఉంటూ వచ్చిందన్న మాట ఇన్నాళ్ళూ. ఇలా అంతర్గత జ్వరంలా అందరి మనస్సులలోనూ ఉంటూ, భారత రాజకీయ పార్టీలలా వేటికవి వేరింటి కాపురాలతో విరాజిల్లే ఈ హృదయగత సంఘాల నన్నింటినీ సుసంఘటితం చేసి, దానికో బాహ్యరూపం ఇవ్వడమే కదా ఈ ప్రయత్నం అంతా ? అందువల్ల లేని సంఘాన్నంటూ మనం కొత్తగా ఏం స్థాపించడంలేదు. లేని సభ్యులంటూ ఇందులో ఎవ్వరూ లేరు. మీరూ నేనే కాదు, సమస్త మానవులూ, అఖిలకి న్నర గరుడోరగాది సమస్త లోకవాసులూ కూడా సభ్యులే'

"నేను కాదు" అని సభలో కేక.

"ఏం బాబూ ? — నీకింకా పెళ్ళి కాలేదా? లేదా, కొత్తగా పెళ్ళయిందా? అవివాహితుడవైతే, వివాహం అయ్యాక అర్థం అవుతుందిలే నువ్వుకూడా ఒక ఆదర్శ విధేయుడవనే విషయం — లేక, కొత్తగా పెళ్ళయిందా నీకు ? అవుస్తే కొత్తలో అలాగే ఉంటావు — మేమూ కొత్తలో నీలాగ అరిచినవాళ్ళమే! తర్వాత తర్వాత జ్ఞానం పెరిగి పరిస్థితుల్ని అర్థంచేసుకొని నవ్వుకొని ఊరుకుంటూ అధికంగా అరవడం మానేశాం. అయినా ఒక్క ప్రశ్న అడుగుతాను — నువ్వు ఇప్పుడు పూర్వంలా మిత్రులతో ఎక్కువకాలం గడుపుతున్నావా ? ఇది వరకటిలాగ వాళ్ళకి వార్నింగులు లేని వాగ్దానాలు చేస్తున్నావా ?—చూస్తాను — అలాగే — ఆలోచించి రేపు ఏ విషయం చెప్తాను' అనడంలేదూ ? —

ఆలోచించడం అంటే ఎవరితోటి బాబ్జీ? — నీవే అయితే అక్కడే ఆలోచించెయ్యవచ్చునే? రేపటిదాకా వాయిదా ఎందుకు? — ఇక చూస్తాను అంటే? — ఈ విషయం మా ఆవిడతో అనిచూస్తాను, అప్పుడామె కళ్ళు సంతోష విస్ఫారితాలే అవుతాయో, సంతాప విస్ఫులింగాలే అవుతాయో చూస్తానని అనేకదా అర్థం? ఒకవేళ అనాలోచితంగా మొదట మిత్రుల దగ్గర తలాడించేసినా, మర్నాడు వచ్చి "లాభంలేదురభాయీ" అంటూ నీరసంగా నీళ్ళు కారిపోతావేం? — దీని అర్థంఅంతా ఏవిటిక

"ష్యూర్! – ష్యూర్; –" అ కేకల.

"అయినా మనం భార్యా విధేయుల అని సిగ్గుపడవలసిన అవసరం లేద. సూర్యుణ్ణి చూసి పద్మమూ, చంద్రు చూసి కలువా ఎలా వికసిస్తాయో, అగ్ని దగ్గర ఆజ్యం ఎలా కరిగిపోతుందో, అలా వివాహం అయిన తర్వాత పురుషు క్రమక్రమంగా భార్యా విధేయుడుగా మారిపోతాడు. అది అతి సహజమై విషయం"

"నిజం — నిజం—"

"పైగా వివాహంతో పురుషుని వ్యక్తిత్వానికి అతని చరిత్రకీ భరతవాక్యం పాడెయ్యడం జరుగుతుందనీ, ఆ వివాహంతోనే స్త్రీ చరిత్రకి నాందీ వాచక ప్రారంభం అవుతుందనీ, లోక వ్యవహారాన్ని బాగా ఆకళింపు చేసుకొన్న బెర్నార్డుషావంటి మేధావులందరు ఎప్పుడో చెప్పారు. అందువల్ల ఎలాగు సహజంగా జరిగి తీరేదాన్ని చిరునవ్వుతో హుందాగా అంగీకరించడం విజ్ఞుల లక్షణం. కాదూ కూడదని కాళ్ళు బాదకున్నా కాకతప్పదుకదా?... అందువల్ల అందరం ఆనందంగా ఈ భా.వి.సంఘంలో సభ్యులుగా చేరదాం. సభ్యులుగా చేరడం అంటే చందాలుకట్టనక్కర్లేదు. సభ్యత్వ ఫారాలు పూర్తి చెయ్యక్కర్లేదు. ఒక్క క్షణం గుండెలమీద చెయ్యేసుకుని ఆత్మ పరిశోధన చేసుకుని "నిజమే సుమా ... అవును ... నేనూ ఇందులో సభ్యుణ్ణే" అని చిరునవ్వుతో అనుకుంటే చాలు. "నాన్సెన్స్! నేనేవిటి?... ఈ భా. వి. సంఘంలో సభ్యుణ్ణేవిటి?" అంటూ చిర్రుబుస్సులాడుతూ ఆత్మవంచనా జగద్వంచనా మాత్రం చెయ్యవద్దని ప్రార్థిస్తున్నా"

అంటూ తెలుగు మేష్టారు తన దీర్ఘోపన్యాసాన్ని ముగించడంతో. సభలో కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

ఆ తర్వాత "వేల సంఖ్యలో లక్షల సంఖ్యలో సభ్యులుచేరి చిత్తశుద్ధితోపాటుబడి ఈ సంఘానికి ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనూ భారత దేశంలోనేకాక యావత్ప్రపంచంలోనూ విరివిగా బ్రాంచీలు ఏర్పడేలాగ కృషి చేసి, మహిళా ప్రపంచంయొక్క అభిమానాన్ని విశ్వాసాన్ని చూరగొని, స్త్రీ పురుష కూటాలుగా లోకం చీలిపోయే మహా ప్రమాదాన్ని నివారించి తద్వారా జగత్కళ్యాణాన్ని సాధించాలనీ, ఎప్పటికేనా ప్రపంచ భార్యా విధేయుల సమావేశాలు ఈ ఊళ్ళో జరిపించాలని తను మహా కుతూహల పడుతున్నాననీ, అటువంటి ప్రపంచ సభలు జరిపించడం అంటే వ్యక్తిగతంగా తనకి భలేసరదా అనీ తనకలాంటి సరదాలు చాలా ఉన్నాయి కాని! అవి తీర్చుకోడానికి తనకి తన సతీమణి అనుమతే లభించడంలేదనీ చింతిస్తూ" అధ్యక్షులైన కామేశ్వరరావు తన అధ్యక్షోపన్యాసాన్ని ముగించాడు.

ఆ తర్వాత భా. వి. సంఘానికి కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఎన్నుకొనేముందు అభ్యర్థుల భార్యా విధేయత్వానికి సంబంధించిన ఎన్ని రకాల అర్హతలో చర్చకి వచ్చాయి. నేను ఎక్కువ భార్యా విధేయుణ్ణంటే నేను ఎక్కువ భార్యా విధేయుణ్ణంటూ పోటీచేసిన అభ్యర్థులు వాదించుకున్నారు. సాక్ష్యాలు చూపించుకున్నారు. సమర్థించుకున్నారు. ప్రతి పదవికీ ముగ్గురేసీ నలుగురేసీ చొప్పున పోటీ చేశారు. చాకిరీ చెయ్యవలసి వస్తుందని కాబోలు ఒక్క కార్యదర్శి పదవికి మాత్రం ఎవరూ పోటీ చెయ్యలేదు. అర్హతానర్హతలు చర్చించకుండా సీతాపతిని ఆ పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తక్కిన పదవులకి జరిగిన ఓటింగ్‌లో, కలలోకూడా ఎన్నడూ భార్య గీచిన గీటు దాటని కామేశ్వరరావు అధ్యక్షుడుగానూ, ఇల్లరికపు అల్లుడుగా అత్తారింటికి వచ్చాక ఇంక ఒక్కమారైనా కన్నవారి గడప తొక్కని సంపన్న గృహస్థు అయిన భైరవమూర్తి ఉపాధ్యక్షుడుగానూ, భార్య అజ్ఞానుసారం క్రాఫ్ పెంచుకొన్న పురోహితుడు లచ్చయ్యశాస్త్రీ, భార్య కోరికమీద చుట్టలు మానేసి సిగరెట్లు కాల్చడం ప్రారంభించిన వీరయ్య చౌదరీ సంయుక్త కార్యదర్శులుగానూ అత్యధికమైన మెజారిటీతో ఎన్నికయ్యారు.

ఆ తర్వాత సుదీర్ఘమైన చర్చలూ వాదోపవాదాలూ జరిగి ఈ క్రింది నియమ నిబంధనావళి ఏకగ్రీవంగా రూపొందించబడింది.

1. ప్రపంచంలో రాను రాను పురుషులట్ల స్త్రీలలో సన్నగిలిపోతూన్న విశ్వాసానికి చింతిస్తూ, వారిలో పూర్వపు నమ్మకాన్ని సముద్ధరించి ప్రపంచం రెండు ఖండాలుగా చీలిపోయే ప్రమాదం నుంచి తప్పించడంకోసం చిత్తశుద్ధితో ఈ సంఘం స్థాపించడమైనది.

2. ఈ సంఘం భార్యా విధేయుల సంఘము అను పేరుతో వ్యవహరింపబడును.

3. ఒక బాహ్య రూపం అంటూ ఏర్పడకపోయినా, అనాదిగా ఉన్న ఈ సంఘం యొక్క మహత్తర చరిత్రనీ, విశిష్ట సేవల్నీ ఈ సంఘంవారు గౌరవంతో గుర్తించారు.

4. ఈ సంఘాన్ని అనాదిగా స్థాపించిన త్రిమూర్తుల్నూ, భూలోకంలో ప్రారంభించిన శ్రీకృష్ణమూర్తీ, సోక్రటీస్, రిప్ వేన్ వింకిల్, వంటి తదితర ప్రముఖులూ ఈ సంఘ సభ్యులకు ఆదర్శమూర్తులు.

5. వివాహం అయిన ప్రతిపురుషుడూ ఈ సంఘ సభ్యుడే అని ఈ సంఘము వారు గుర్తింతురు.

ఎ. అయితే నామకార్థము ప్రతి సభ్యుడూ భార్యదగ్గరనుండి ఒక గుర్తింపు పత్రమును తీసుకువచ్చి కార్యదర్శికి దాఖలు చేయవలెను.

బి. నేను సభ్యుడుగాచేరను. నేనువి యుడనుకాదు. నేనంటే నా భార్య హడల్ అనే వారు మాత్రం ఎటువం గుర్తింపుపత్రమూ తీసుకు రానవసరంలే ఎందువల్లనంటే, వారెలాగా ఈ సం ములో, వారికి తెలీయకుండగ శాశ్వత సభ్యులు కనక-

సి. కొన్ని ప్రత్యేకమైన అర్హతః బట్టి అవివాహితులుకూడ సంఘ సభ లుగా చేర్చుకొనబడుదురు.

డి. అయితే, బ్రహ్మచారులుగా పరి ణింపబడే అట్టి అవి వాహిత పురుషుః ఎవరైనా ఒక కన్యయొద్దనుండి గుర్తిం పత్రము తేవలసి యుండును.


5. ప్రతి సభ్యుడూ తన నెల జీ మునుగాని, ఆదాయమునుగాని అః పైసలతో అర్ధాంగి చేతిలో పోయవలెన ఆ పైన ఆమె ఏమియిచ్చినను అది నుః ప్రసాదముగా స్వీకరించి తన ఖర లన్నియు అందులోనే గడుపుకొనవలెన

6. భర్తకి వచ్చే ప్రతి ఇంక్రిమెంటు ప్రతి ప్రమోషనుకి, ప్రతి బోనసుకి, వరు సగా ఒక పెద్దచీరా, ఒక విలువైననగా, ఒక విహారయాత్ర తన ఇచ్ఛాను సార ముగా నిర్ణయించుకొనుట భార్యయొక్క కనీసపు హక్కని ప్రతిసభ్యుడూ గుర్తుంచు కొనవలెను.

7. ముందుగ భార్య అనుమతి తీసి కొనకుండా ఎవరినీ ఇంటికి ఆహ్వానించుట కాని, ఎవరి ఆహ్వానములూ తను స్వీక రించుటగాని చేయరాదనియు, అట్లు చేయుట ఘోరమైన నేరముగ పరిగణింప బడుననియు ప్రతి సభ్యుడు గుర్తుంచు కొనవలెను.

8. భార్య అకారణముగ తిట్టిననూ, సరదాగా కన్నీళ్ళు పెట్టుకొన్ననూ కార ణములు విచారించక ఆమెనుబుజ్జగించుట ఒక్కటి యేతన ప్రథమ కర్తవ్యమని ప్రతి సభ్యుడు గ్రహించవలెను,

9. పచనాది గృహకృత్యములన్నియు పురుషులు చేయవలసినవే అను పరమ సత్యమును ఎప్పుడూ మరచిపోక, దయతో ఆ కృత్యములన్నియుచేసి శ్రమ పడుచున్న సతికి సదా కృతజ్ఞుడుగా ప్రతి సభ్యుడూ ఉండవలెను.




10. అన్నదమ్ములకంటే బావమరు దులూ, అక్క చెల్లెళ్ళకంటే వదినా మర దళ్ళూ, తల్లి దండ్రులకంటేఅత్తమామలూ ఆప్తులనే సంగతిని యే సభ్యుడూ యే సమ యంనందూ మరువరాదు.

11 సభ్యులందరూ తమ తమ పేర్లను, ఫలానా ఆమె భర్త అను అర్థమువచ్చు నట్లు మార్చుకొనుట యుక్తము. ఉదా హరణకు సీతయొక్క భర్త సీతాపతిగను, లక్ష్మియొక్క భర్త లక్ష్మీనాధునిగను తమ తమ పేర్లు మార్చుకొనవలెను.

12. ఒకవేళ భార్య పేరుతో కలిపి తమపేర్లుఉచ్ఛరించుకొననభిలషించువారు "శ్రీనివాస శారద" అన్నట్లు భార్య పేరు చివరవచ్చునట్లు వ్రాసుకొనుట యుక్తం.

13. ఇంకను ఉత్సాహవంతులైన సభ్యులు, భార్య పేరుకి ముందు మిస్టర్ అని మాత్రమే చేర్చి "మిస్టర్ శారద" అన్నట్లు తమ నామధేయములను వ్యవ హరించుకొనవచ్చును.

12. ఏ సభ్యుని భార్యనుండి అయి ననూ ఫిర్యాదు వచ్చినచో, ఆ సభ్యునిపై కఠినమైన చర్య తీసుకొనబడును.

13. భార్యా విధేయ సంఘాభివృద్ధికి తమకు తోచిన సూచన లీయవలసిందిగా యావద్మహిళా లోకమును కోరడ మైనది.

భూన భోంతరాళాలు దద్దరిల్లిపోయే టట్లు హర్షధ్వానాలుచేస్తూ పై పదమూడు తీర్మానాలనీ ఎకగ్రీవంగా ఆమోదించిన తర్వాత, జనగణమనకి బదులుగా.

"ఎంతవారలైనా కాంతదాసులే!" అనే త్యాగరాజస్వామివారి కీర్తనతో సభ దిగ్విజయంగా పరిసమాప్తం అయింది.

మర్నాడు ఆ క్రితం రోజు జరిగిన సభా విశేషాలని సంతోషంగా నెమరు వేసుకుంటూ, అంతటి సరదా అయిన సభని అంత జగజ్జేగీయమానంగా నడి పించినందుకూ, అంత గొప్ప సంఘాన్ని సకాలంలో స్థాపించి విశ్వవిలయాన్ని నివారించినందుకూ స్వయంగా వెళ్ళి

మనః పూర్వకంగా అభినందించుదాం అని సీతాపతి రూమ్‌కి వెళ్లికూడా లోపల్నుంచి మాటలు వినిపించి అరుగుమీదే ఆగిపోయారు, పురప్రముఖులలో ఉన్నతమైన అభ్యుదయ భావాలుకల అయిదారుగురు వ్యక్తులు.

"నేను తీసుకురాకుండా నిన్ను కాపురానికి ఎవరు రమ్మన్నారు?... చెప్పకుండా చెయ్యకుండా వచ్చేస్తే ఎలా? వెళ్ళు 'వెళ్ళు" అది సీతాపతి గొంతు. దానికి జవాబుగా ఒక అమ్మాయి ఎక్కెక్కి ఏడుపు.

"నువ్వు వచ్చి నా నెత్తిన కూచుంటే రేపటినుంచి నీకు ఉప్పూ చింతపండే తేనా, అవతల సవాలక్ష సంఘాల బాధ్యత నెత్తిమీద ఉంటే వాటి బాధ్యతే చూసుకోనా ?"... లాభంలేదు వెళ్లిపో"

సమాధానం లేదు.

"నిన్నే—పొమ్మంటుంటే"

"ఇప్పుడు నేను ఎక్కడికి పోను ?" ఏడుస్తూ ఆ స్త్రీ ంఠం.

"ఎక్కడికేవిటి?... వచ్చిన చోటికి..."

"మీ రేదో భార్యల సంఘం అని పెట్టారని విని, ఆదరిస్తారని, పెళ్ళిలో వచ్చిన తగవులాటలు మరిచిపోయి ఉంటారనీ గంపెడాశతో వచ్చాను. మా నాన్న వద్దంటూన్నా కాదూ కూడదని గొడవపెట్టి"—జాలిగా, ఆశగా వినిపించాయి ఆ మాటలు.

"భార్యల సంఘం యేవిటి ? ఓ!... అదా ?... అది లోకసేవకోసం, జగత్కల్యాణంకోసం, పెట్టిన సంఘంలే. మానవ జన్మ ఎత్తిన తర్వాత అటువంటి మహత్తరమైన సేవలు చెయ్యాలికాని, నీతో కాపురంచేస్తూ, నా స్వార్ధం చూసుకుంటే ఎలాగ ? సమిష్టికోసం వ్యక్తి ఎప్పుడూ త్యాగం చెయ్యాలి... నీకు తెలియదేమో వెళ్ళు... వెళ్ళు"

సీతాపతి స్వార్థ త్యాగ వాక్యాలు విని అరుగుమీద నిలబడ్డ పురప్రముఖులు ఆశ్చర్యంగా అమట్టునే ముక్కుమీద వేలేసుకొన్నారు." చూశావా... మనందరం కూడా ఇలా స్వార్ధాన్ని వదిలి త్యాగంచేస్తే ఇంకేమైనా ఉందా ?" యేకఇయ్యారు.

సీతాపతి త్యాగాన్ని అంత గొప్పగా అర్థం చేసుకున్నారుకనకే ఆ పుర ప్రముఖులంతా, ఆ తర్వాత సంవత్సరం, భా. వి. సంఘ ప్రథమ వార్షికోత్సవ సభలో, నిస్వార్థ కార్యదర్శిగా, మహత్తర ఆదర్శవాదిగా సీతాపతిని పొగిడి, భా. వి. సంఘాభివృద్ధికి అతడుచేసిన సేవని వేనోళ్ళ ను తించారు. నిస్సంకోచంగా అతని మెడలో అభినందన హారాల్ని వేశారు— నిరాక్షేపణగా వాదాలు చేశారు" సీతాపతికీ జై... ... భార్యా విధేయుల సంఘం వర్ధిల్లాలి..." అంటూ—

●●●


ఐ.ఓ.బి. స్నేహితులకు
ఖాతాదార్లకు
డిపాజిటుదార్లకు
సుఖసంపదలతో కూడిన
దీపావళి శుభాకాంక్షలు



ది ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: 151 మౌంటురోడ్డు, మద్రాసు-2.
R.N. చెట్టియారు, ఛైర్మన్ A. M. కదిరేశన్, జనరల్ మేనేజర్
IOB-4768